మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

ఆదివారం 3, నవంబరు 2024



దీపం 2.ఓ పథకం పేద మహిళలకు వరం..

హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం: పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్

తిరుపతి, నవంబర్ 02: పేదల సమస్యలు అర్థం చేసుకున్న మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని దీపం – 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

శనివారం సాయంత్రం స్థానిక చెన్నా రెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీ స్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన దీపం 2 కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుకోడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టి వేశారని అన్నారు. గౌ. ముఖ్యమంత్రి పేద మహిళలు కట్టెల పొయ్యితో వంట చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం 2 పథకం కింద లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. గతంలోనే 2014-19 సం.లో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా దీపం 2. ఓ పథకాన్ని నిన్న ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించారని, ఆ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ పథకం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారని అన్నారు. మన రాష్ట్రంలో కోటి యాభై లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంత ఎక్కువగా పెంచిన పెన్షన్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ కార్యక్రమం కింద అందిస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నీ ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నామని, విపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాలని సూచించారు. యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగి మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారులు ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లో భాగంగా దీపం-2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ప్రభుత్వం పేద ప్రజలకు అందించనున్నదని, ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు

5 లో

రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి,నవంబర్ 02,మనం న్యూస్. శ్రీ కాళహస్తి పట్టణ%శీ% లో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు మరమ్మతు పనులను సంక్రాతి లోపు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలనె ఉద్దేశంతో మరమ్మత్తు పనులకు రూ,700 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం చంద్రబాబు నాయుడు విజన్ కు సంకేతమని ఎమ్మెల్యేఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమం లో టీడీపీ నాయకులు విజయకుమార్, చెంచయ్య నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

లార్వాలు వృద్ధిని అరికట్టేందుకు డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నాం.

కమిషనర్ ఎన్.మౌర్య

మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా, నియంత్రించడానికి డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ వద్ద శనివారం డ్రోన్లతో మందును పిచికారి చేసే రెండవ విడత కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో దోమల నివారణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. అయితే మనుషులు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో ఈ దోమల లార్వాలు వృద్ధి చెందుతున్నట్లు గుర్తించామని అన్నారు. అటువంటి ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేస్తున్నామని అన్నారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, ప్రతిరోజు సాయంత్రం పాగింగ్ చేస్తున్నామని అన్నారు. ఇలా దోమల పెరుగుదలను నియంత్రించ వచ్చునని అన్నారు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 32ప్రాంతాలతో పాటు మొత్తం 209 ఎకరాల్లో పైరోసిస్ ఆయిల్ ఎమల్సన్ మందును 1:4 నిష్పత్తిలో పిచికారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 20 ఎకరాల్లో ఈ మందులు చల్లే కార్యక్రమం చేస్తామని అన్నారు. 15 రోజులకు ఒకమారు ఈ స్ప్రేయింగ్ చేస్తున్నామని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ అజయ్ తదితరులు ఉన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నియంత్రించేందుకు

చర్యలు చేపట్టండి

జిల్లా జాయింట్ కలెక్టర్

చిత్తూరు,నవంబర్ 2: బాల కార్మిక వ్యవస్థను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బాల కార్మిక వ్యవస్థ కుసంబంధించిన జిల్లా టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ప్రధానంగా బాల కార్మికులు ఇతర ప్రాంతాల నుండి మైగ్రేట్ కావడం జరుగుతుందని,దాని తోపాటు హోటల్స్, హాస్పిటల్స్ లో బాల కార్మికులు ఉన్నట్లయితే గుర్తించాలని నగర ప్రాంతాలలో ట్రాఫిక్ ఉన్న చోట బాల కార్మికులు ఎక్కువగా కనిపించడం జరుగుతుందని, వారి తల్లిదండ్రులతో చర్చించి వారిని పాఠశాలలకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వీరు ఉండే ప్రాంతాలను గుర్తించి వారు విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దీనితోపాటు బాల్య వివాహాలు చేసుకున్న అమ్మాయిల్లో ఎక్కువ మెటర్నల్ డెత్ జరుగుతాయని ఈ అంశంపై క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమ స్వయంతో పనిచేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. వివాహ వయసు రాకముందే వివాహం చేయడంతో వచ్చే ఆరోగ్య సమస్యలను వివరించాలని ప్రధానంగా కర్ణాటక సరిహద్దు గా గల పలమనేరు కుప్పం ప్రాంతాలలో ఈ సమస్యను అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. పోలీస్ శాఖ సమ స్వయంతో సచివాలయాల్లో గల మహిళా పోలీసులుబాల్యవివాహాలు జరగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.

ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణారెడ్డి,డి ఎం %డ%హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి,సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ్యలక్ష్మి,జిల్లా కార్మిక శాఖ అధికారి ఓం కార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

ఎస్ఐ శ్రీహరి బాబు

నాయుడుపేట, నవంబర్ 2, మనంన్యూస్: ద్విచక్ర వాహనదారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీహరి బాబు హెచ్చరించారు. శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. మైనర్లుగా ఉన్నవారు ద్విచక్ర వాహనాలను నడపరాదని సూచించారు. తప్పనిసరిగా లైసెన్స్ ఉంటేనే వాహనాల నడపాలని సూచించారు. ఆటోలు పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా నడపాలని ఆటో నడిపే వాహనదారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో ఆటోలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా పోలీసుల సూచనలను విధిగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వాహనాల నడపరాదన్నారు. పట్టణంలో ట్రాఫిక్ కు ఎవరైనా విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలని ప్రతి ఒక్కరు సరైన పత్రాలతో నడపాలని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

బకాయిల విషయంలో కమిషనర్‌ని బురిడీ కొట్టించిన బిల్ కలెక్టర్లు!

బిల్ కలెక్టర్ల వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్

సరైన లెక్కలతో రావాలని ఆదేశం

నాయుడుపేట, నవంబర్ 2, మనం న్యూస్: పురపాలక సంఘంలో పేరుకుపోయిన బకాయిలను వసూలు చేయమని తాత్కాలిక ఒప్పంద పద్ధతిలో కొనసాగుతున్న బిల్ కలెక్టర్లకు బాధ్యతలు అప్పగిస్తే ఆ బాధ్యతలను విస్మరించి అద్దె దుకాణదారులు ఇచ్చే మామూళ్లతో పబ్బం గడుపుకుంటూ ఎక్కడ బకాయిలు వసూలు చేయకుండా అక్కడే వదిలేసిన బిల్ కలెక్టర్ల పనితీరును కమిషనర్ కనిపెట్టిన వైనం తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘంలో చోటుచేసుకుంది. నాయుడుపేట పురపాలక సంఘం అప్పుల ఊబిలో కూరుకుపోయిందనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలనే దిశగా నూతన కమిషనర్ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం పురపాలక సంఘంలో ఉన్న దుకాణాలను క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలనకు పురపాలక సంఘంలో ఉన్న తాత్కాలికి ఒప్పంద బిల్ కలెక్టర్లను అందరినీ పిలిపించారు. బిల్ కలెక్టర్లు అందరూ పురపాలక సంఘం దుకాణాలకు వద్దకు చేరుకున్నారు. ఇంతలో దుకాణాలు వద్దకు చేరుకున్న కమిషనర్ ఆయా దుకాణాల యజమానులు చెల్లించిన బిల్లులు వివరాలపై ఆరా తీశారు. కమిషనర్ అడిగిన బిల్లులను చూపడంలో బిల్ కలెక్టర్లు మీనమేషాలు లెక్కించారు. ఒక్కో బిల్లు కలెక్టర్ ఒక్కోరకంగా పొంతన లేని లెక్కలు కమిషనర్ కు చూపించారు. బిల్ కలెక్టర్లు చూపిన లెక్కలను చూసి కమిషనర్ ఒక్కసారిగా ఖంగు తిన్నారు. ఏమిటివి..? కంప్యూటర్ బిల్లులు ఎక్కడ..? మీరు చూపే లెక్కలేంటి..? మీరు అసలు ఏమి చేస్తున్నారు..? ఉద్యోగం చేస్తున్నారా లేదా..? నేను కూడా కింది స్థాయి నుంచి ఈ స్థాయి వరకు వచ్చానూ... నాకు కాకి లెక్కలు చెబుతారా..? అంటూ బిల్ కలెక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇలా పని చేయబట్టి పురపాలక సంఘం అప్పుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని బిల్ కలెక్టర్లపై ఒకింత అసహనానికి గురయ్యారు. కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనతో ఖంగు తిన్న బిల్ కలెక్టర్లు వారి అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని భయాందోళనకు గురయ్యారు. బిల్ కలెక్టర్లు పురపాలక సంఘం దుకాణాల వద్ద నుంచి బిల్లులు వసూలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని కమిషనర్ గుర్తించడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. సోమవారం ప్రతి ఒక్కరూ కంప్యూటర్ బిల్లులతో, పూర్తి లెక్కలతో ప్రతి దుకాణం వద్దకు రావాలని కమిషనర్ బిల్ కలెక్టర్లను ఆదేశించారు. దీంతో ఏమి చేయాలో అర్థం కాక బిల్ కలెక్టర్లు తలలు పట్టుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికీ పురపాలక సంఘంలో బిల్ కలెక్టర్ల భరతం పట్టడానికి సరైన కమిషనర్ విధులలో చేరారు అనే చర్చ పట్టణంలో జోరందుకుంది. ఇదే తరహాలో కమీషనర్ విధులు నిర్వహిస్తే పురపాలక సంఘం అభివృద్ధి బాటలో నడుస్తుందని ప్రజలు చర్చించుకోవడం మరో విశేషం.

రహదారులు బాగుంటే ప్రజా జీవనం సవ్యంగా సాగుతుంది

ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంతలు లేకుండా చేయడమే

"గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్" ప్రధాన ఉద్దేశం

మాముడూరులో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ (గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి ఆనం

గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా విస్మరించింది

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

చేజర్ల/ నెల్లూరు, మనం న్యూస్:గత ప్రభుత్వం విస్మరించిన అన్ని రహదారులను మరమ్మతులు చేపట్టి ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంటలు లేకుండా ప్రజలందరూ సాఫీగా ప్రయాణం చేయడమే గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం ఉదయం చేజర్ల మండలం మాముడూరు గ్రామంలో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ (గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్) కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. గుంటలమయమైన రోడ్డుపై కంకర చిప్స్ వేసి గుంతలను పూడ్చే పనులను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లలో ధ్వంసం చేసిన రోడ్లను మనకు ఆస్తిగా ఇచ్చి వెళ్ళిందని,అటువంటి రోడ్లను బాగు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుట్టడం శుభపరిణామంగా మంత్రి చెప్పారు. గత ఐదేళ్లలో ఏ ఒక్క రోడ్డును కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని, ఆత్మకూరు నియోజకవర్గం లో గత పదేళ్లుగా ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో

6 లో

గుంతల రహిత రహదారులు ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యం

ఎమ్మెల్సీ మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్

కుప్పం నవంబరు 2 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి గుంతల రహిత రహదారులు ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రహదారుల గుంతలను పూడ్చే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని వసనాడు గ్రామ సమీపంలో గుంతల రహిత రహదారులు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రూ. 861 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కుప్పం నియోజకవర్గానికి మొదటి విడతలో 51 కిలోమీటర్ల రోడ్లకు రూ. 1.20 కోట్లతో నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రం తో పాటు కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేలా రహదారులను తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోని రహదారులన్నీ గుంతల మయంగా మారిందని, దాంతో ప్రయాణికులు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన దీపం 2.0 దీపావళి కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మహిళలకు అందించారని, రానున్న రోజుల్లో ఎన్నికల హామీలన్నీ కచ్చితంగా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ,మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ,టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్ , టిడిపిమండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ,టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ , జె.కె సంతోష్, ఆర్ అండ్ బి అధికారులు,మున్సిపల్ కమీషనర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మిషన్ పాట్ హెూల్ ఫ్రీ కార్యక్రమంలో పాల్గొని
గుంతలు పూడ్చిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

గుంతల రహిత రోడ్లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

రహదారులు గుంతలమయంగా మారేందుకు జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం

ఐరాల నవంబర్ 2 మనం న్యూస్.ఏపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారుపూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, వైయస్.గేటు గ్రామంలో ప్రారంభించారు. ముందుగా వైయస్.గేటు గ్రామానికి చేరుకున్న ఆయనకు మండల నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైయస్.గేటు – పుల్లూరు ఎర్రేపల్లి మార్గంలో భూమి పూజ చేసి గుంతలు పడిన రోడ్డుకు స్వయంగా కంకర, తారు వేసి గుంతను పూడ్చారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు ప్రసంగిస్తూ... మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్ల కాలంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేయలేని దుస్థితికి తీసుకొచ్చారని, గుంతల రోడ్లల్లో ప్రయాణం చేయలేక పోతున్న ప్రజలకు జవాబు చెప్పలేక జగన్ గ్రామానికి వెళ్లినా, పట్టణానికి వెళ్ళినా హెలికాప్టర్ లోనే వెళ్ళి వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం 120 రోజుల్లోనే అనేక రూపాల్లో రాష్ట్ర ముఖచిత్రంను మార్చుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఐదేళ్ళు అధికారంలో ఉన్న జగన్ కనీసం రహదారుల్లో ఒక్క గుంత కూడా పూడ్చలేక పోయారని, రాష్ట్రంలో ఎక్కడ గుంతల రోడ్లు ఉండకూడదనే ఉద్దేశంతో నారా చంద్రబాబు నాయుడు మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపి కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గానికి గుంతల రోడ్లు పూడ్చేందుకు 84 లక్షల 25 వేల రూపాయలు, గతంలో నాణ్యత లేని, వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు గానూ 52 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వివరించారు. గతంలో ఇదే ప్రాంతంలో ప్రాతినిధ్యం వహించిన నాయకులు ఇదే రోడ్లల్లో వెళ్ళినా కనీసం రోడ్లను మరమ్మత్తులు చేయాలని ఆలోచన రాలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. యాదమరి – గుడియాతం రోడ్డులో మనిషి లోతు గుంతలు ఏర్పడి ప్రజలు ప్రయాణం సాగించాలంటేనే భయపడిపోతుంటే కనీసం తట్టమన్ను వేసి పూడ్చాలనే ఆలోచన కూడా రాలేదని, అందుకే త్వరలో యాదమరి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం యాదమరి రోడ్డును పూర్తి చేస్తానని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హామీ ఇచ్చారు.

నేడు వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా భూమన ప్రమాణ స్వీకారం..!

తిరుపతి శివారులో భారీ బహిరంగ సభ ఏర్పాటు

బహిరంగ సభకు హాజరుకానున్న వైసీపీ ప్రముఖులు

సర్వం సిద్ధం చేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి



తిరుపతి నవంబరు 2 మనం న్యూస్: ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్ రెడ్డిని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈమేరకు ఆయన నవంబర్ 3వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పదవీ స్వీకారం చేయనున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షునిగా తిరుపతి శివారులోని 150 అడుగుల జాతీయ రహదారికి ఆనుకుని భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది వైసీపీ కార్యకర్తలు, నాయకులు తరలిరానున్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారాన్ని కోల్పోయిన తరువాత తొలిసారిగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కావడంతో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని సర్వం సిద్ధం చేశారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సభా స్థలి వద్ద జరిగే ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. బహిరంగ సభకు తరలివచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు అందరికీ ఎక్కడా ఏలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన రీతిలో ఏర్పాట్లు సిద్ధం చేశారు.

హాజరు కానున్న అతిరథ మహారథులు

ఈనెల 3వ తేదీన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో వైసీపీ నుంచి అతిరథ మహారథులు హాజరు అవుతున్నారు. జాతీయ రహదారి పక్కలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని చెవిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో బహిరంగ సభ జరుగుతున్నందున చుట్టుపక్కల మండలాల నుంచి ప్రతి కార్యకర్త తరలిరావాలన్నారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పూతలపట్టు – నాయుడు పేట జాతీయ రహదారికి ఆనుకుని సదరన్ స్టైస్ హెూటల్ సమీపంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే భారీ బహిరంగ సభను పూర్తి స్థాయిలో విజయ వంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

గుంతల రహిత రహదారులే ధ్యేయం

జిల్లాలో రూ.6.72 కోట్లతో 482 కి.మీ ల బిటి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం : జిల్లా కలెక్టర్

రాష్ట్రం లో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి : చిత్తూరు ఎం ఎల్ ఏ

చిత్తూరు, నవంబర్ 02: రాష్ట్ర ప్రభుత్వం రహదారి ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లాలోని రహదారులను గుంతల రహిత రహదారుల సాధన కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణంలోని ఎఫ్ సి ఐ గోడౌన్ వద్ద గల స్టేట్ హై వే బిటి రోడ్డు పై గల గుంతలను మరమ్మత్తు చేసే కార్యక్రమాన్ని చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్, మేయర్ అముదలతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బి పరిధిలో గల రోడ్ల మరమ్మత్తుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా రూ.6.72 కోట్లతో 482 కి.మీ ల బిటి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి రూ.19 లక్షలతో మంజూరైన 12.5 కి. మీల రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎంఎల్ఏ, మేయర్ మరమ్మత్తుకు గురైన బి టి రోడ్డు పై తారు, కంకర వేశారు. చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలో గల రహదారులలో మరమ్మత్తు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మేయర్ కటారి హేమలత,ఆర్ అండ్ బి ఇఇ శ్రీనివాసులు, డిఇ నాగమల్లయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేదవారి ఇంటికే సంక్షేమం, ఉపాధి కల్పన దిశగా పనిచేస్తున్న సీఎం

టీడీపీ తిరుపతి జిల్లా
అధికార ప్రతినిధి డా, ఎస్ నాగరాజు

వరదయ్యపాలెం, నవంబర్ 02, మనం న్యూస్, ఉమ్మడి మేనిఫెస్టోలోఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి పెన్షన్ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్నాడని తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో దీపావళి వెలుగులో ఉచిత గ్యాస్ ప్రారంభించడం జరిగిందని,అందుకు 895 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రం లో 175 అన్నా క్యాంటిన్లు ప్రభుత్వంతో దాదాపు 2లక్షల మంది పేదవారికడుపునింపుతున్నామన్నారు. ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు, ఉద్యోగులకు, పెన్షనర్లకు 1న జీతాలు,రైతుల భద్రతకోసం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ప్రభుత్వం రైతులకు పాత బకాయిలు 1674 కోట్లు చెల్లించడం, బుడమేరు మూలంగా బాధితులుగా మారిన వారికి 618 కోట్లు పరిహారం,రాష్ట్ర మంతటా ప్రతి గ్రామములో పల్లె పండు గా ద్వారా 4500 కోట్ల తో అభివృద్ధి పనులు ప్రారంభించి ప్రజలకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా పనులు చేపట్టడం ,పోలవరం ప్రాజెక్టు నిధులు మంజూరు చేపించడం జరిగిందన్నారు.

వైసీపీ వారు మాట్లాడే మాటల్లో నిజంలేదని ప్రతి ఒక్క మాట అమలు చేసుకుంటూ పోతున్నామని ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ క్లియర్ చేస్తున్నారన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీని కలసిన కార్యక్రమంలో బలిజ నాయకులు

కుప్పం నవంబర్ 2 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి బలిజ నాయకులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలుసు కోవడం జరిగింది. ఈసందర్భంగా బలిజ కుల సంక్షేమం కోసం వారి దృష్టికి తీసుకెళ్లడం తో సానుకూలంగా స్పందించారుబలిజ కులస్తులకు ప్రభుత్వం కేటాయించి న కాపు భవనం స్థలం వద్ద నున్న బోరుబావికి విద్యుత్ సదుపాయం కొరకు రెవిన్యూ శాఖ అధికారుల చే నో అబ్జెక్షన్ కొరకు సిపారసు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుప్పం వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ , కృష్ణ దేవర బలిజ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్ ,కుప్పం తిరుపతి గంగమ్మ దేవస్థానం మాజీ సభ్యులు మంజునాథ్ ,సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు తదితరులు బలిజ నాయకులు పాల్గొన్నారు .

రాష్ట్ర పౌరసరఫరా శాఖమంత్రికి స్వాగతం పలికిన కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, నవంబర్ 2,మనం న్యూస్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రాయం వద్ద రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శేష వస్త్రంతో సత్కరించి, శ్రీకాళహస్తి స్వామి – అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆయనతో పాటు చొక్కాని రామమూర్తి పాల్గొన్నారు.

మానవ మృగాన్ని శిక్షించండి: ఎస్ఎఫ్ఐ సిఐటియు ఐద్వ.



నగిరి నియోజకవర్గం, వడమాల పేట మండలం ఏ ఎం పురం అబ్బి కండ్రిగ గ్రామపంచాయతీ యానాది కాలనీలో జరిగిన ఘోరాన్ని అందరూ ఖండించాలని, మూడున్నర సంవత్సరాల చిన్న బాలికపై సుశాంత్ అనే యువకుడు లైంగికంగా అనుభవించి చంపేసి పాతి పెట్టిన వైనం అత్యంత అరాచకం అయినది. అనాది కాలము నుండి ఎస్టి ఎస్సి లపై దారుణాలు హత్యలు కొత్త గాదు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కి చెందిన డాక్టర్ సుధాకర్ను ఎలా చేసింది అందరికీ తెలుసు. ఒక ఎమ్మెల్సీ దళితన్ని చంపి తన డిక్కీలో వేసుకుని వచ్చి వారి ఇంటి వద్ద పడేసిన సంఘటనలు చూసాము. పెనుమూరు లో ఒక దళిత డాక్టర్ను పాలకులు వేధించిన విషయము మనకందరికీ తెలిసిందే. ప్రభుత్వం మారినా ఎస్టీ ఎస్సీ లపై అరాచకాలు మానలేదు. ఈ దుర్మార్గాలను పార్టీలు కతీతంగా అందరూ ఖండిస్తూ నిరసనలు తెలియజేయాల్సిందిగా %బాఖీ× ూ×ణఔూ జ×ఖ% ప్రజ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పుత్తూరు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాదిత కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని వారి కుటుంబంలో ఇద్దరికీ తిరుమల తిరుపతి దేవస్థానం నందు ఉద్యోగాలు కల్పించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో %బాఖీ×% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ రవి సీఐటీయూ నాయకులు వెంకటేష్ ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్ నరేంద్ర హర్షద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

శ్రీకాళహస్తి, నవంబర్ 2,మనం న్యూస్.ప్రజలకు సత్వర న్యాయం అందించాలని జిల్లా జడ్జి భీమారావు న్యాయవాదులకు సూచించారు. శనివారం ఆయనను శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సబ్ కోర్టు పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా భీమారావు ను సన్మానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కన్నలి ప్రభాకర్, కొండేటి కుమార్, న్యాయవాదులు వేదం మల్లికార్జున, గుమ్మడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్ ను సన్మానించిన శాంతిపురం మండల టీడీపీ నేతలు

శాంతిపురం మండలం నవంబర్ 02 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో టీటీడీ బోర్డు మెంబర్ గా ఎన్నికైన శాంతారామ్ ను ఆయన నివాసంలో శాంతిపురం మండల టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ తిరుమల తిరుపతి కలియుగ శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిదిలో సేవ చేయడానికి శాంతారామ్ కు అదృష్టవంతం అని వారు అన్నారు.తెలుగు దేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని ఎలాంటి సందేహం లేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల టిడిపి అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు, పార్టీ జనరల్ సెక్రటరీ నాగరాజు, సింగిరి శ్రీనివాసులు, రమేష్,సరిత,మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల,శివ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఆకాశ దీపోత్సవం

శ్రీకాళహస్తి, నవంబర్ 2,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మాసం రెండవ రోజు సందర్భంగా శనివారం దేవస్థానం ప్రాంగణంలోని ఆకాశ దీప కార్యక్రమాన్ని దేవస్థానంపురోహితులు శాస్త్రోక్తంగానిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దంపతులు డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి ఏఈఓ లోకేష్ రెడ్డి,సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

చెంబకూరు అయ్యప్ప స్వామిఆలయంలో ఘనంగా అభిషేక మహోత్సవం



రామసముద్రం, నవంబర్ 2: రామసముద్రం మండలం చెంబకూరులో ని అయ్యప్ప స్వామి ఆలయం లో గురు స్వాములు చంద్రశేఖర్,రామ్మూర్తి ఆధ్వర్యంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామికి కార్తీక మాసం ప్రారంభంన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారికి అభిషేకలు నిర్వహించి%ఖు% గురుస్వాములు స్వామి వారిని 18 మెట్లుకు కర్పూర హారతులు పట్టి భజనలు చేశారు. గురు స్వాములు మాట్లాడుతూ ఆలయంనందు ఇప్పటికే దాదాపు 150మంది దీక్ష తీసుకున్నారని స్వాములు తెలిపారు దీక్ష తీసుకున్న స్వాములు దీక్షానియమాలు పాటించి స్వామి అనుగ్రహం పొందాలన్నారు.అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్నా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నాయి బ్రాహ్మణునికి టిటిడి బోర్డు మెంబర్ గా చోటు

తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులైన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సంఘ సభ్యులు టిటిడి బోర్డు నియామకం శుభ సూచకమని తెలియజేస్తూ నాయి బ్రాహ్మణ కులానికి చెందిన వైద్యం శాంతారామ్ గారికి అలాగే కర్ణాటక కు చెందిన మరో నాయి బ్రాహ్మణునికి టిటిడి బోర్డు మెంబర్ గా చోటు కల్పించడం చాలా సంతోషంగా ఉందని అలిపిరి పాదాల వద్ద శ్రీవారికి మ్మక్కులు చెల్లించుకుని కొబ్బరికాయలు కొట్టి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి అలాగే ఉప ముఖ్యమంత్రివర్యులు కొణదల పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాలకు గరుడ సర్కిల్ వద్ద పాలాభిషేకం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి కల్యాణ కట్ట పీస్ రేట్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి శ్రీహరి కార్యదర్శి జి ప్రసాద్ శాశ్వత నాయి బ్రాహ్మణ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం కార్యదర్శి వంకీ పురం పవన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ముని బాల కుమార్ తిరుపతి నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కన్నమడుగు మల్లికార్జున మరియు పిసిరేట్ నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

5న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

తిరుమల,2నవంబర్,మనం ప్రతినిధి:తిరుమలలో నవంబరు 5వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి.శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.

శ్రీ కపిలేశ్వరాలయంలో విశేషపూజ హోమ మహోత్సవాలు ప్రారంభం

తిరుపతి(టీటీడి),2నవంబర్,మనం ప్రతినిధి: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం గణపతి హోమంతో విశేషపూజహోమ మహోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హోమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, లఘుపూర్ణాహుతి నిర్వహించనున్నారు. నవంబరు 3, 4వ తేదీలలో కూడా గణపతి హోమం జరుగనుంది. నవంబరు 5వ తేదీ నుంచి శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. నవంబరు 7న సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం నిర్వహిస్తారు.

అదేవిధంగా నవంబరు 8న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం) నిర్వహించనున్నారు. నవంబరు 29న శ్రీ శివపార్వతుల కల్యాణం చేపడతారు. నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. పవిత్రమైన కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హోమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్లు కృష్ణవర్మ, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులకు ఘన స్వాగతం

రెండు రోజుల జిల్లా పర్యటన

విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులకు ఘన స్వాగతం

రేణిగుంట, నవంబర్02: తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కి ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డి ఎస్పీ రేణిగుంట శ్రీనివాసులు, డిఎం సివిల్ సప్లైస్ సుమతి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజు, ఇంఛార్జి తాసిల్దార్ రేణిగుంట శ్యామ్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు తదితరులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.

విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షధ్వానాలతో మంత్రికి స్వాగతం పలికారు.

అనంతరం మంత్రి స్థానిక చెన్నారెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీ స్కూల్ నందు దీపం 2.ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి బయల్దేరి వెళ్ళారు. రేపు ఉదయం తిరుమల శ్రీవారిని మంత్రి దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారు.

స్విమ్స్ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న భవనాలను వేగంగా పూర్తి చేయాలి

వైద్య సౌకర్యాలపై రోగులతో మాట్లాడిన టీటీడీ ఈవో జె.శ్యామలరావు

టీటీడీ అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన రోగులు

తిరుపతి(టీటీడి),2నవంబర్,మనం ప్రతినిధి: స్విమ్స్ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఇతర భవనాలను వేగవంతంగా పూర్తి చేసి రోగులకు అందుబాటులోనికి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆదేశించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి. కుమార్ తో కలిసి శనివారం సాయంత్రం స్విమ్స్‌లోని వివిధ విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై ఈవో సమీక్షించారు. ఇందులో ప్రధానమైన విభాగాలతో పాటు, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ తదితర విభాగాధిపతులతో వారి వారి విభాగాలలో జరుగుతున్న చికిత్సలు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, రోగుల సంఖ్య పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. అనంతరం జనరల్ వార్డ్, పద్మావతి ఆసుపత్రిలోని మూడవ అంతస్తులోని ఆపరేషన్ థియేటర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. తరువాత అత్యవసర చికిత్స విభాగంలో వైద్యులు రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలు, ఎన్ టిఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, ఓపి రిజిస్ట్రేషన్ తదితర అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకుల గదిని పరిశీలించి అక్కడ వేచి ఉన్న వారితో టీటీడీ అందిస్తున్న భోజనం, వైద్య సౌకర్యాల గురించి ఈవో మాట్లాడి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా వి.కోటకు చెందిన దొరస్వామి(గుండె ఆపరేషన్), కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన సుబ్బారావు (హెర్నియా ఆపరేషన్), చిత్తూరుకు చెందిన చక్రవర్తి (హోట్ ఆపరేషన్), జనరల్ సర్జరీ చేయించుకున్న సాయినాథ్ తదితర రోగులతో ఈవో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులు టీటీడీ అందిస్తున్న నాణ్యమైన వైద్యం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ మనోహరం, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఈఈలు శ్రీ ప్రసాద్, మల్లికార్జున్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్,ఆర్ఎంఓ డాక్టర్ కోటిరెడ్డి,నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రభావతి, పలువురు వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో మారనున్న పాకాల రూపురేఖలు

బొమ్మయ్యగారి పల్లిలో నూతన జిమ్ ను ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...

పాకాల బజార్ వీదిలో ప్రభుత్వ చౌక దుకాణంలో నిత్యవసర సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని...

పాకాల: ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభించినట్లు వీటితో పాకాల రూపు రేఖలు మారనున్నాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులి వర్తి నాని అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్థానిక కూటమి పార్టీల నాయకులతో ప్రజా ప్రతినిధుల తో కలిసి బొమ్మాయిగారి పల్లి లో నూతన జిమ్ ను ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు యువత మహిళలు గజమాలలతో సత్కరించి శాలువాలు కప్పి అపూర్వ స్వాగతం పలికారు. రిబ్బన్ కత్తిరించి జిమ్ము ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన జిమ్ము ను అందరూ సద్వినియోగం చేసుకొని శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం బొమ్మయ్య కుంట, సీఐ ఆఫీసు, భారతంమిట్ట 7వ క్రాస్ లో సుమారు 1 కోటి 17 లక్షల రూపాయలతో డ్రైనేజ్ కాలువలు సిసి రోడ్లు వంటి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పాకాల బజారు వీధిలోని చౌక దుకాణంలో లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే నాని స్వయంగా పంపిణీ చేశారు. చౌక దుకాణ డీలర్లు ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని సరుకులను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని ఇందులో ఏదైనా తేడా జరిగితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, అధికారులు, యువత మహిళలు పాల్గొన్నారు.

మట్టివారిపల్లికి కొత్త పండుగ

నేడు ముదివేడులో ఆర్సీ కురవపల్లె బస్సు ప్రారంభం.. రుద్ర బాలకృష్ణకు అభినందనలు

కురబలకోట , నవంబర్ 2, మనం న్యూస్ : మట్లివారి పల్లి గ్రామంలోని వివిధ గ్రామాలకు ఆర్టిసి బస్సు నడువ నుండడంతో ఆ గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఎప్పుడో ఐదేళ్ల క్రితం ఆగిపోయిన ఆర్టీసీ సర్వీసు మళ్లీ ప్రారంభం కానుండడంతో మట్టివారిపల్లె, ముదివేడు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం ఈ బస్సును నియోజక వర్గ ఇన్చార్జి డి. జయచంద్రారెడ్డి ప్రారంబిస్తున్నట్లు మట్టివారిపల్లె మాజీ సర్పంచ్ రుద్ర సరస్వతి బాలకృష్ణ తెలిపారు. ఐదేళ్ల క్రితం మదనపల్లె నుండి ఆర్సీ కురవపల్లె మీదుగా ముదివేడు వరకు ఆర్టీసీ బస్సు నడిచేది. ఇప్పుడు మళ్లీ పునరుద్ధరిస్తున్నారు. మదనపల్లె నుండి సీటీఎం ద్వారా ఆర్సీ కురవపల్లె మీదుగా ముదివేడు తంబళ్లపల్లె వరకు నడుపుతారు. రోజుకు పది ట్రిప్పులు తిరుగుతుంది. అదే విధంగా కోనంగివారిపల్లెకు కూడా ఈ సర్వీసును నడుపుతారు. ఈ పల్లె వారు తమ ఊరికి ఆర్టీసీ బస్సు నడుపుతారని కలలో కూడా ఊహించి ఉండరు. దీని కంతటికి ప్రధాన కారణం టీడీపీ నాయకులు రుద్ర బాలకృష్ణగా చెప్పక తప్పదు. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి వద్దకు పలుమార్లు తిరిగారు.

వైసిపి ప్రభుత్వ వేతనాలు ఎన్డీఏ కూటమి తీర్చేనా...?

కుప్పం నవంబరు 2 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించిఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వంలో మొదలైన వేతనాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా తీరుస్తుందా అంటూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే వంట మనుషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని మీడియాను ఆశ్రయించిన మహిళలు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థుల ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వం అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు భోజనం అందిస్తోందన్నారు. అలాగే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కోడిగుడ్లు, రాగి జావా మొదలైన వాటిని సైతం విద్యార్థులకు అందించాలని, వాటిని తయారు చేసుకునే బాధ్యత ఆయా పాఠశాలలలో పనిచేసే వంట మహిళలకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు పౌష్టికాహారం వండేందుకు, అలాగే అక్షయపాత్ర పంపిణీ చేసే భోజనాన్ని విద్యార్థులకు వడ్డించేందుకు పాఠశాలలో పనిచేసే వంట మనుషులకు నెలకు 3వేలు రూపాయలు జీతం అందించడంతోపాటు పౌష్టికాహారం తయారీకి అవసరమైన వంట గ్యాసు, కట్టెల ఖర్చులకు కొంత సొమ్మును ప్రభుత్వం అందజేసేదన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ హయాము నుండి సుమారు రెండు సంవత్సరాలుగా పౌష్టికాహారం తయారీ ఖర్చులకు ఇచ్చే సొమ్ము నిలిచిపోయిందని, అంతేకాకుండా తమకు అందించే వేతనం సైతం గత పది మాసాలుగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే చాలీచాలని వేతనంతో జీవనం సాగించడమే కష్టతరమైన వేల వంట ఖర్చులతో పాటు వేతనం సైతం అందకపోవడంతో మండల విద్యాశాఖ అధికారిని ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై స్పందించిన ఆయన తమకు అందవలసిన వేతనాలను అక్షయపాత్ర వారిని అడగాలని తెలుపగా, అక్షయపాత్ర వాడు తమకు సంబంధం లేదని మండల విద్యాశాఖ అధికారిని అడగాలని అంటూ అటు అక్షయపాత్ర వారు, ఇటు విద్యాశాఖ అధికారి తిప్పుకుంటున్నారే తప్ప తమకు న్యాయం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో తమకు ఏమి చేయాలో తోచడం లేదని, తమ కష్టాలను సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాల చేస్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లో క్రింది స్థాయి పనులు చేసుకుంటున్న మహిళలను సైతం అధికారులు నివేదించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించే తమకు న్యాయం చేయాలని, లేనియెడల రోడ్డెక్కి, ధర్నాలు చేసి, ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందన్నారు

శమ నీ ఆయుధమైతే విజయం నీ సొంతం

కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి

స్కిప్పింగ్ పోటీలల్లో సాయిరాం విద్యార్థుల విజయ పరంపరలు

మెడల్స్ సాధించిన విద్యార్థులకు వెల్లువెత్తిన అభినందనలు చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 2 మనం న్యూస్: శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ సొంతమని భాకరాపేట శ్రీ సాయిరాం హైస్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం జరిగిన సౌత్ జోన్ నేషనల్ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మాజేటి గురవయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు సౌత్ జోన్ నేషనల్ రోప్ స్కిప్పింగ్ ఆట పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న భాకరాపేట శ్రీ సారం హై స్కూల్ విద్యార్థులు ఎంతో ప్రతిభను కనబరిచి విజయం సాధించి మెడల్స్ ను సొంతం చేసుకున్నారు. అండర్ 12 పోటీలలో ఆశిక్ కుమార్ ఒక గోల్డ్ మెడల్ తో పాటు సిల్వర్ మెడల్ ను సాధించారు. అండర్ 14 పోటీలలో ధార్మిక్ కుమార్ కు ఒక సిల్వర్ ఒక బ్రాన్జ్ మెడల్ ను, తులసి చందన ఒక సిల్వర్ మెడల్, లాస్యకు బ్రాంజ్ మెడల్ ను సాధించి అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకుఏ ఆట పోటీల్లలోనైనా శ్రీ సాయిరాం పాఠశాల విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభ వారు సాధించిన అవార్డులు తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థుల విజయం వెనక పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బోసు బాబు రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ కార్యదర్శి రహమాన్ అశోక్ రెడ్డి అడ్వకేట్ ఇంద్రశేఖర్ రెడ్డి ఆర్ఐఓ జుబేధర్ వేణుగోపాలరావు వెంకటేశ్వరరెడ్డి శివప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులను అందుకోవడం తమకెంతో సంతోషదాయకంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిని అరుణ కవిత గౌసియా ప్రసన్న గౌతం షాహిద్ ఉషారాణి పుష్పలత అమల సుని ఉమిసా పావనిలు మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

సత్యవేడు, నవంబర్ 02, మనం న్యూస్, సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పాండురంగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఉచిత దంత వైద్య శిబిరంలో పాఠశాల చదువుకుంటున్న 200 మంది విద్యార్థులను దంత వైద్యులు పరీక్షించారు.

తిరుపతి ఫిరోజ్ డెంటల్ ఆస్పత్రికి సంబంధించిన దంత వైద్య నిపుణులు ఫిరోజ్ బాబు,దేవరాజులు బృందం విద్యార్థుల దంతాలను పరీక్షించారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల దంత సమస్యలు ఉన్న వారిని 53 మంది విద్యార్థులను గుర్తించారు. వీరందరికీ తిరుపతి ఈరోజు డెంటల్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేస్తామని ఈ సందర్భంగా ఫిరోజ్ డెంటల్ ఆస్పత్రి వైద్యులు ఫిరోజ్ బాబు పేర్కొన్నారు. దీంతోపాటు విద్యార్థులకు దంత సంరక్షణ జాగ్రత్తలు, సలహాలు ఇవ్వడంతో పాటు ఉచితంగా డెంటల్ పేస్ట్ ను పంపిణీ చేయడం జరిగింది. అలాగే హెల్త్ కార్డు ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు,ఈహెచ్ఎస్ సౌకర్యం ఉన్న ఉపాధ్యాయులందరికీ దంత వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.

ఇందులో ప్రధానంగా పుచ్చిన దంతాలను తొలగించి కొత్తవి అమర్చడం,దంతాలకు సిమెంటు పెట్టడం వంటి సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్,రఫీ,మురళి,వెంకటేశ్వర్లు,మనోహర్,అన్వర్,ఎం భాస్కర్,కృష్ణయ్య,శ్రీదేవి పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం. కాలనీకి నీటి కొరత

తాగునీటి బోరు మరమ్మతుకు అధికారుల అడ్డుపుల్ల.

బంగారుపాళ్యం నవంబర్ 2. మనం న్యూస్ : చిత్తూరు జిల్లాబంగారుపాళ్యం మండలంలోని తుంబకుప్పం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎస్సి కాలనీ ప్రజలు తాగునీటి సమస్యతో గత 15 రోజులుగా కొట్టుమిట్టాడుతున్నారు. ఆ కాలనీకి పోవు తాగునీటి బోరు మరమ్మతుకు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ అడ్డుకుంటున్నారు. దీనిపై ఆ కాలనీజనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుంబకుప్పం పంచాయతిలో విద్యుత్ సబ్స్టేషన్ కు వెళ్లే దారిలోనే ఎస్సి కాలనీకి సంబంధించిన తాగునీటిబోరు ఉంది. ఇది గత 15 రోజులుగా రిపేరుకు గురైంది. స్పందించిన సర్పంచి లీలావతమ్మ మరమ్మతు చేయించడానికి పూనుకున్నారు. తన తనయులు మంజునాథ్ ద్వారా పనిని ప్రారంభించారు. దీంతో బోరు మరమ్మతుకు %బాజ%కి (కరెంట్ ఆఫ్) ప్రయత్నిస్తే విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ 'ఇచ్చేది లేదు ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకో ' అంటూ తన అధికారదర్పాన్ని ఝుళిపిస్తున్నారని, తమకు తాగునీటి సౌకర్యం కల్పించకుండా అడ్డుకుంటున్నారని ఆ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండ తమ కాలనీ అంధకారంలో ఉండకుండా ఉండేలా విద్యుత్ లైట్ల అమర్చడాన్నీ అడ్డుకుంటున్నారని ఉన్నతాధికా రులకూ విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నవారిపై చర్యలు తీసుకుంటూ, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

స్విమ్స్ - అనాటమి, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి, జనరల్ సర్జరీ మరియు

ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాల ఆధ్వర్యంలో సి.యం.ఇ. విజయవంతం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) అనాటమి, ఫోరెన్సిక్ మెడిసిన్, జనరల్ సర్జరీ మరియు సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో

02.11. 2024వ తేదీ శనివారం మధ్యాహ్నం 2.00 గంటలకు

శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్య కార్యక్రమం (సి.ఎం.ఇ)ను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా అనటామి విభాగాధిపతి ప్రొ? డాఎఎ వి.శ్రీకాంత్ గారు "%ూఆఘ్శీఎఎ శీట xఅస్త్రబఅఖ్రశ్రీ%" (అనాటమి ఆఫ్ ఇంగువివల్) ఇది ఇంగువివల్ ప్రాంతాన్ని గజ్జ అని కూడా అంటారని, ఈ ప్రాంతం పొత్తికడుపు గోడ యొక్క దిగువ. బాగానికి దిగువు మరియు తొడల కంటే ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతం చాలా ముఖ్యమైనదని ఇది స్పెరామటిక్ నాళాలు మరియు నరాలు వంటి గజ్జల ద్వారా వెళ్ళే నార్మాణాలను కలిగి ఉంటుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు.

ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం

అసిస్టెంట్ ప్రొ? డా? వి.హరి ప్రసాద్ గారు "%ాతీశీటవంంఅశీఖ్రశ్రీ చీవస్త్రశ్రీఅస్త్రవఅఎవ% (వృత్తిపరమైన నిర్లక్ష్యం) ఫోరెన్సిక్ మెడిసిన్ లో వృత్తిపరమైన నిర్లక్ష్యం అనేది వైద్య నిపుణుడు తమ విధులను అవసరమైన ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంలో విఫలమైతే మరియు రోగికి హాని కలిగించడం ఇందులో ఎక్స్-రే తీయడంలో విఫలమైంది. రోగిని తప్పుగా నిర్ధారణ చేయడం రోగి లోపల శస్త్రచికిత్స సాధనాలను వదిలివేయడం, ప్రాణాంతకమైన మోతాదును ఇంజక్ట్ చేయడం వంటి వాటిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపాడు.

జనరల్ సర్జరీ అసిస్టెంట్ ప్రొ? ? యన్. రోహిణి కుమార్ గారు "%ాజూవఅ అఅస్త్రబఅఖ్రశ్రీ ఎవతీఅఖ =వజూఖఅతీ% (ఓపెన్ ఇంగువినల్ హెర్నియా రిపేర్) అనే అంశం పై వివరిస్తూ ఓపెన్ హెర్నియా రిపేర్ లో హెర్నియా రాఫీ అని కూడా పిలుస్తారని, ఒక వ్యక్తికి ఒక ప్రాంతం తిమ్మిరి చేయడానికి ఉదరం లేదా వెన్నుముకలో లోకల్ అనస్థీషియా మత్తు లో ఉంచడానికి లేదా వ్యక్తినీ నిద్రించడానికి సహాయం చేస్తుందని ఇలాంటి పది అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమౌళిటీశ్వరన్ గారు %ాఖజూఖతీశీంఎశీజూఅఎ అఅస్త్రబఅఖ్రశ్రీ ఎవతీఅఖ =వజూఖఅతీ% (లేబరోస్కోపిక్ ఇంగువినల్ హెర్నియా రిపేరు) అనే అంశంపై ఇంగు వినల్ హెర్నియాలను శస్త్ర చికిత్స ను నిర్వహించి ఉబ్బిన భాగాన్ని తిరిగి అదే స్థానంలో ఉంచడం అని, హెర్నియా ఉంటే తీవ్రమైన లేదా నిరంతర లక్షణాలు లేదా ఏదైనా తీవ్రమైన సమస్యలు ఎదురైతే ఆపరేషన్ చేయవలసి ఉంటుందని మరిన్ని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు తెలియజేశారు.

జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ముక్తేశ్వరయ్య, డాక్టర్ శ్రీహరి రావు, గ్యాస్ట్రోఎంట్రాలాజి డా.వెంకటరామి రెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

ననియాల ఎకో పార్కు జంగిల్ సపారి షెడ్‌ను పరిశీలించిన కార్యక్రమం

కుప్పం నవంబరు 2 మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించి శనివారం యశోద భాయ్ ఐ ఎస్ ఎస్ చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ అనంతపురం మరియు చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారిని భరణి ఐ ఎఫ్ ఎస్ , వేణుగోపాల్ సబ్ డి ఎఫ్ ఓ పలమనేరు కుప్పం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయశంకర్ ననియల ఎకో పార్క్ జంగిల్ సఫారీ ఎలిఫెంట్ షెడ్ మరియు కుంభీలు పరిశీలించడం జరిగింది సిబ్బంది మరియు బేస్ క్యాంప్ వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమం

కుప్పం నవంబరు 2 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం వారు ఘనం గా జరిపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా: వి నారాయణమూర్తి ప్రసంగిస్తూ జతీయ ఐక్యత దినోత్సవం గొప్పదనం గూర్చి తెలియచేసారు. బి,ఏ విభాగాధినేత డా:చంద్రబాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఐక్యత ప్రతిమ గూర్చి తెలియచేసారు. రాజనీతి శాస్త్ర విభాగాధినేత %జ%. శ్రీనివాసులు మాట్లాడుతూ సర్దార్ వల్లభ బాయ్ అనే వ్యక్తి భారతదేశ చరిత్రలో ఒక కలికితురాయి అని పొగిడారు. ఈ కార్య క్రమంలో అర్థశాస్త్ర విభాగం నుంచి నాగరాజు మరియు చరిత్ర అధ్యాపకులు వెంకటాచలం మరియు విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా సీనియర్స్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక .

కుప్పం , నవంబర్ 2 మనం న్యూస్: రామకుప్పంమండలంసంబంధించి డా/ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ నెల 4 వతేది సోమవారం ఉదయం 9 గంటల కు చిత్తూరు జిల్లా సీనియర్స్ బాలురు మరియు బాలికలకు షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక చేయడం జరుగుతుందని అసోసియేషన్ చేర్మన్ %ూ%. మొహేష్ మరియు కార్యదర్శి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో కర్నూల్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు చిత్తూరు జిల్లా బాలురు మరియు బాలికల జట్లని ఎంపిక చేయడం జరుగితుందని ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సెల్వం, వైస్ ప్రెసిడెంట్ లోకనాథం , రమణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జబీర్, పి. ఈ.టి. లు స్వాతి, జమున, సబితా తదితరులు పాల్గొన్నారు

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు...?

కాళ్లు చేతులు విరుచుకున్న పట్టించుకోరా...?

కుప్పం నవంబరు 2 మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించికొత్తపేట కుర్మాయపురం ప్రాంతంలో అధ్వానంగా ఉన్న సిసి రోడ్డుకు మోక్షం ఎప్పుడు, కాళ్లు చేతులు పట్టించుకోరా అంటూ బాధితులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు కూర్మయి పురం ప్రాంతంలో నివాసం ఉంటున్న కుప్పమ్మ అధ్వానంగా ఉన్న సిసి రోడ్డుపై నడవలేక అదుపు తప్పి పడి చెయ్యి విరుచుకోవడం జరిగింది. సమాచారం అందుకున్న కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, దళిత నాయకులు కన్నన్ బాధితురాలిని పరామర్శించి, నాటు వైద్యం అందించడం జరిగింది. అంతట బాధితురాలు కన్నన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో టిడిపి సానుభూతిపరులు అధికంగా ఉన్న విధులలో మాత్రం సీసీ రోడ్లు వెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కారణంగానే రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని, ఈ రోడ్డుపై జనం నడవడానికి సైతం సౌకర్యంగా లేదని తెలిపారు. ప్రస్తుతం జరిగిన ఘటనను వెంటనే ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సహకారంతో రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిచే పుస్తకాలు వితరణ

అభినందించిన ప్రిన్సిపాల్ జగన్నాథరావు

కుప్పం నవంబరు 2 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించిస్థానిక డాక్టర్ వెల్లీ జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థి ఎన్ స్వరూప్ తను చదివిన కళాశాల గ్రంథాలయానికి రూ. లక్ష రూపాయలు విలువ చేసే పుస్తకాలను వితరణ అందించినట్లు ప్రిన్సిపాల్ జగన్నాధ రావు తెలిపారు. పూర్వ విద్యార్థి స్వరూప్ అందించిన ఈ సాయానికి పలువురు అభినందనలు తెలిపారని పేర్కొన్నారు. విద్యార్థి స్వరూప్ గతంలో ఇదే కళాశాలలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ బ్రాంచ్ లో డిప్లమో కోర్సు చదివారని వివరించారు. స్వరూప్ ప్రస్తుతం యూఎస్ఏ లోని కాలిఫోర్నియాలో సిగ్న గ్రూపు నందు ప్లేతాన్ డెవలపర్ గా విధులు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి స్వరూప్ కు అధ్యాపకులు సుబ్బన్న, బాపూజీ నాయక్, జి ఎన్ రమేష్, నరసింహులు, లైబ్రరీ ఇంచార్జ్ సుగుణ తదితరులు అభినందించారు.

జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరణ అందరికీ నమస్కారం ??

మన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌ" శ్రీ వై. యస్ జగన్మోహన్ రెడ్డి గారు, చిత్తూరు జిల్లా మరియు తిరుపతి జిల్లాల అధ్యక్షులుగా శ్రీ భూమన కరుణాకర రెడ్డి గారిని నియమించడం జరిగింది. 3-11-2024, ఉ" 09:30 గంటలకు,

మన ప్రియతమ నాయకులు, తిరుపతి మాజీ శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అధ్యక్షులు, గౌ" శ్రీ భూమన కరుణాకర రెడ్డి గారు నూతన బాధ్యతలను స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేస్తారు. వేదిక: తిరుపతి - చిత్తూరు హైవే రహదారి (150 ఫీట్ బై పాస్ రోడ్), నయారా పెట్రోలు బంకు పక్కన, హోటల్ సదరన్ స్పైస్ సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో జరుగును. ఉమ్మడి చిత్తూరు జిల్లాల నియోజకవర్గాల నుండి పార్టీ అభిమానులు భారీగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.కావున పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, వార్డు అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు, యువత మరియు మహిళా విభాగం నాయకులు తప్పక కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరుతున్నాము.

ఆర్టీసీ బస్టాండ్ పారిశుద్ధ్య చర్యల్లో జనసేన నాయకులు

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో జనసేన నాయకులు పారిశుధ్య చర్యలు చేపట్టారు దశాబ్దాల తరబడి ఆర్టీసీ బస్టాండులో పారిశుద్ధ్యం లోపించడంతోపాటు మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి దీంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు ఇటీవల కాలంలో సిబ్బంది తరలివచ్చి కొంతమేర పారిశుధ్య చర్యలు చేపట్టారు అయితే స్థానిక జనసేన నాయకుడు గందోడి చరణ్ రాయల్ మరుగుదొడ్లను వాడుకలోకి తేవాలని తన సొంత నిధులతో పలు కార్యక్రమాలు చేపట్టాడు శనివారం మరొక అడుగు ముందుకేసి ఆర్టీసీ బస్టాండ్ లో సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాడు ఆయనతోపాటు జనసేన నాయకులు ఘన శ్యామ్ రాఖి తదితరులు పారిశుద్ధ్య చర్యల్లో పాల్గొన్నారు

దారి దోపిడీ దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కాణిపాకం నవంబర్ 2 మనం న్యూస్.గత నెల 29న తిరుపతి బెంగళూరు ఆరు లైన్ల జాతీయ రహదారిలోని బొమ్మసముద్రం వద్ద జరిగిన దారిదోపిడి కేసును చేదించిన కాణిపాకం పోలీసులుఐరాల మండలం ఎం పల్లివద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి తీసుకొచ్చారు

ఇద్దరు నిందితుల అరెస్టు

ఒక ద్విచక్ర వాహనం తో పాటు మరో చోరీకి సంబంధించిన మూడు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారుపలు కేసులలో ముద్దాయిలు గా ఉంటూ మళ్లీమళ్లీ దారి దోపిడీలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న నిందితులు అరెస్టు చేశారుఒంటరి మహిళలను..లక్ష్యం గా చేసుకొని దారి దోపిడీలకు పాల్పడుతున్న నిందితులు పట్టుకున్నారు రాత్రి వేళ వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలనీ ...బంగారు ఆభరణాలు ధరించి వెళ్లరాదని సూచించారు కాణిపాకం ఆలయానికి వచ్చే భక్తులు వారి వద్ద ఉన్న విలువైన వస్తువులను లాకర్లలో ఉంచుకోవాలి జాతీయ రహదారిలో దారి దోపిడీలను అరికట్టేందుకు హైవే పెట్రోలింగ్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేశారు మీడియా సమావేశంలో చిత్తూరు వెస్ట్ సిఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై ధరణి ధర్ పాల్గొన్నారు

3 న వైసిపి ఇరు జిల్లాల అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్న భూమన కరుణాకర్ రెడ్డి

ఈ సభను విజయవంతం చేయాలంటూ వైకాపా లీగల్ సెల్ పిలుపు

చిత్తూరు , తిరుపతి ఉమ్మడి జిల్లాల వైకాపా అధ్యక్షుడిగా మాజీ తిరుపతి ఎమ్మెల్యే , ఎక్స్ టీటీడీ చైర్మన్.. భూమన కరుణాకర్ రెడ్డి పదవి బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు.. ఈ కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు , లీగల్ సెల్ లీడర్స్ , అభిమానుల%శీ%తా తరలి రావాలని.. వైయస్సార్సీపి లీగల్ సెల్ నాయకులు దొరబాబు , రాజశేఖర్ , వేల్మురుగన్ లు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ .. స్థానిక అవిలాల ప్రాంతం జాతీయ రహదారి నందు గల మైదానంలో ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

వరదయ్యపాలెం, నవంబర్ 02, మనం న్యూస్: వరదయ్యపాలెం మండలం, వరదయ్యపాలెం పంచాయితీ గోవర్ధనపురం గ్రామానికి చెందిన సుదేవ్ (22) అతని స్నేహితులు మూడు రోజుల క్రితం నాయుడుపేట కి వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో సుదేవ్ కి తీవ్ర గాయలతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లొ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. బస్టాండ్ లొ హమాలీ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్న మృతుడి తండ్రి ప్రమాదంలొ గాయపడి హాస్పిటల్ లొ చికిత్స నిమిత్తం అప్పు చేసి 5 లక్షల వరకు ఖర్చు పెట్టినప్పటికి కొడుకు దక్కక పోవడంతో కన్నీరు మున్నీరు గా రోదిస్తున్న తల్లితండ్రులను చూసి పలువురిని కలిచివేసింది.గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కూలి నాలి చేసుకునే మృతుడి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకుని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నారి హత్య పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ.

సాన్విక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన చేసిన దగ్గుమళ్ళ...

నగరి నియోజకవర్గం, వడమాలపేట మండలం, ఏ.యం.పురం (అబ్బి కండ్రిక) పంచాయితీ, యానాది కాలనీలో జరిగిన చిన్నారి హత్య తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చిన్నారి సాన్విక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముక్కు పచ్చలారని పసికందు ప్రాణాలు తీసిన నిందితుడు సుశాంత్ ను కఠినంగా శిక్షించాలని ఆయన పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా మానవ మృగాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన తెలియజేశారు.

బాదిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

బాడీ బిల్డింగ్ పోటీల గోడ పత్రికలు ఆవిష్కరణ

తిరుపతి నవంబర్ 2 మనం న్యూస్ : అంతర్ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీల గోడ పత్రికలను గోల్డ్ ఇన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై. ప్రవీణ్ మరియు నేషనల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ప్యాట్రన్ ఏ.ఈశ్వర ప్రకాష్ ఆవిష్కరించారు . శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక జోష్ ప్రాపర్టీస్ ఆఫీసు నందు అంతర్ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీలో పోస్టర్ను గోల్డ్ ఇన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ మరియు నేషనల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ప్యాట్రన్ ఏ.ఈశ్వర ప్రకాష్ తదితరులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ మెన్ ఫిజిక్ తో కూడా విమెన్ ఫిజిక్ మెన్ మోడలింగ్ మరియు విమెన్ మోడలింగ్ ఈవెంట్లను ఈ సంవత్సరం జతపరచడం సంతోషకరమని అన్నారు. గోల్డెన్ ఇండియా ఫెడరేషన్ డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి చిత్తూరు కడప మరియు అన్నమయ్య జిల్లాల పోటీలను తిరుపతి నందు 1/12 /24 వ తేదీ నిర్వహించనున్నామని , ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెడల్స్ ని బహుకరించనున్నామని తెలిపారు . ఆసక్తి గల క్రీడాకారులు ఈ క్రింది నెంబర్ కు 9505873777 మరియు 7013274433 సంప్రదించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జి . హరి ,బద్రి, అరుణ్, కుమార్ మరియు ఈ హరి తదితరులు పాల్గొన్నారు .

ఫెన్సింగ్ క్రీడాకారిణి యువశ్రీకి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఆర్థిక సాయం

కాణిపాకం నవంబర్ 2 మనం న్యూస్.జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యిన ఫెన్సింగ్ క్రీడాకారిణి కలికిరి యువశ్రీ పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు ఆర్థిక సాయం చేశారు. కాణిపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఫెన్సింగ్ క్రీడాకారిణి కలికిరి యువశ్రీని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు అభినందించారు. నవంబర్ 17వ తారీఖున జమ్మూ కాశ్మీర్ లో జరగనున్న జాతీయ స్థాయి ఫెన్సింగ్ అండర్ 17 పోటీల్లో యువశ్రీ పాల్గోననుంది. జమ్మూ కాశ్మీర్ కు వెళ్ళేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని శాసనసభ్యులు మురళీమోహన్ గారు క్రీడాకారిణి యువశ్రీ తల్లిదండ్రులు జగన్నాథం, సుమలతలకు అందజేశారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం

(మనం న్యూస్ నవంబర్ 2): వెదురు కుప్పం మండలం ఆళ్లమడుగు దళితవాడ,బుచ్చిరెడ్డి కండ్రిగ,మరియు నాగార్జున కాలనీ ఈ గ్రామాలలో దాదాపు 3,000 మొక్కలను(టేకు, మహాగణి, ఎర్రచందనం, శ్రీగంధం) పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్పర్సన్ ఎస్. రామచంద్ర రెడ్డి, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ టెంపుల్ టౌన్ ప్రెసిడెంట్ చిట్టిబాబు సెక్రెటరీ సుబ్రహ్మణ్యం రెడ్డి, మరియు సభ్యులు గ్రామస్తులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఇదే నెలలో రెండవసారి జరిపించడం గమనార్హం రాబోయే రోజుల్లో లైన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయుటకు ప్రణాళిక చేస్తున్నామని తెలియజేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు...

గుడిపాల నవంబర్ 2 మనం న్యూస్. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు దిశగా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు శనివారం మండల పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ అయినా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయడంతో పేద మహిళల ముఖాలలో చిరునవ్వు వెళ్ళువిరిసాయని అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాలతో మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టిడిపి నాయకుల్లు కార్యకర్తలక్కు ఆయన ధన్యవాదాలు తెలిపారుద.

వృద్ధురాలి మెడలోంచి చేను లాక్కెళ్ళిన దుండగులు

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

చౌడేపల్లి అక్టోబర్ 2 మనం న్యూస్:చిరునామాను అడుగుతూ వృద్ధురాలి మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్ళిన సంఘటన శనివారం చౌడేపల్లెలో చోటుచేసుకుంది బాధితుల కథనం మేరకు... చౌడేపల్లి పట్టణ పరిధిలోని గడ్డం వారి పల్లి రోడ్డు నందు నివసించే రాజమ్మ (85) రాజమ్మ ఇంటి వద్దకు వెళ్లి ఓ వ్యక్తి చిరునామాను అడిగాడు ఆమె వివరణ ఇస్తుండగా మరొక వ్యక్తి వెనుకనే వచ్చి తన మెడలో ఉన్న 42 గ్రాముల బంగారం గొలుసును లాక్కుని టూ వీలర్ పై కూర్చుని ఇద్దరూ ఊడాయించారు పరికితనం వైపు వెళ్లిన వారిని కొందరు వెంబడించగా అతివేగంగా వెళ్లిపోయినట్లు చూపరులు తెలిపారు ఈ మేరకు బాధితురాలు రాజమ్మ కుమారుడు శివశంకర్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు

ప్రమాదాల నివారణకు రోడ్డును పరిశీలించిన అధికారులు

చంద్రగిరి, నవంబర్ 2, మనం న్యూస్: మండల పరిధిలోని తొండవాడ గ్రామపంచాయతీ, ముక్కోటి ఆలయ సమీపంలోని సిమెంట్ రోడ్ నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే రహదారిలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో చంద్రగిరి డి.ఎస్.పి. ప్రసాద్,చంద్రగిరి సీఐ. పీ.సుబ్బారెడ్డి, ఎంఆర్.పల్లి సీఐ.చిన్న గోవింద్ లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి ఆ రహదారిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపట్టవలసిన పలు అంశాల గురించి చర్చించారు. వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.

చౌడేపల్లి మండల యుటిఎఫ్ అధ్యక్షుడిగా సహదేవయ్య

చౌడేపల్లి నవంబర్ 2 మనం న్యూస్: మండల ఐక్య ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడుగా సహదేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి ప్రధాన కార్యదర్శిగా లోకనాథ్ రెడ్డి కోశాధికారుగా రమేష్ లను ఎన్నుకున్నారు ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటుందని నూతనంగా ఎన్నికైన సహదేవయ్యా అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మిట్స్ కళాశాల పీఆర్ఓ మారుతి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

కురబలకోట, నవంబర్ 2, మనం న్యూస్ :అంగళ్ళు లోని ప్రముఖ మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల పీఆర్ఓ (సీనియర్ మేనేజర్) ఉంగటూరు మారుతి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. కుటుంబీకుల మధ్య కేక్ కట్ చేసి నిరాడంబరంగా ఈ వేడుకలు నిర్వహించారు. యాజమాన్యం, సహద్యోగులు, బంధుమిత్రులు, పత్రికా విలేకరులతో పాటు పలువురు ఇతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. పలువురు ఇతన్ని ఆశీర్వదించారు

బంగారు తిరుచ్చి వాహనంపై శ్రీ కళ్యాణ వెంకన్న విహారం.

చంద్రగిరి, నవంబర్ 2, మనం న్యూస్: శ్రీనివాసమంగాపురంలోని వెలసిన శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం లక్ష్మి భూదేవి సమేత స్వామి వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డిప్యూటీ అధికారిణి పి. వరలక్ష్మి, ఆలయ ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, ఆలయ సూపరింటెండెంట్ రాజ కుమార్, ఆలయ అధికారి కిరణ్ కుమార్ ఆర్జితం ఇనస్పెక్టర్ అనంబట్టు ధనశేఖర్, చెంగాయ్యా.

అర్చకులు: క్లైనమాకుల పల్లి రాజు స్వామీ, రవి చంద్రన్, అధ్యాపక, డాక్టర్ ఉదయ్ తేజ స్వామీ పరిచారిక ఆలయ సెక్యూరిటీ సుబ్రమణ్యం, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దీపం 2.ఓ పథకం పేద మహిళలకు వరం..

హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

(మొదటి పేజీ తరువాయి)

24 గం.ల నుండి 48 గంటల్లో జమకానున్నదన్నారు. ఈ పథకం కింద 2024-25 సంబంధించి మొదటి ఉచిత గ్యాస్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధిదారులు నమోదు చేసుకోవచ్చని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండవది వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి జూలై లోపు బుకింగ్ చేసుకోవాలని, మూడవది ఆగస్టు1 నుండి నవంబర్ 31 లోపు పొందాలని, వెరసి మొత్తం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తోందని అన్నారు. దీపం -2 పథకం పేద మహిళలకు వరంగా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారని అన్నారు. మహిళల ఆరోగ్య పరిస్థితిని మార్చేందుకు, మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపం పథకాన్ని తీసుకొచ్చాం అని తెలిపారు.జెసి శుభం బన్సల్ మాట్లాడుతూ నిన్నటి దినాన గౌ. ముఖ్యమంత్రి వర్యులు దీపం 2.ఓ పథకం పథకాన్ని పేదలకు అండగా నిలుస్తూ ప్రారంభించారని, గౌ. సిఎం గారికి, గౌ. పౌర సరఫరాల శాఖ మంత్రికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు ఈ- కేవైసి ఇబ్బందులు ఉంటే వాటిని త్వరిత గతిన పరిష్కరించి అర్హులైన అందరికీ దీపం 2 పథకం లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు.

మునిసిపల్ కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ దీపం పథకం పేద మహిళలకు ఒక వరం అని పేర్కొన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 930 పాట్ హెూల్స్ గుర్తించి వాటికి మరమ్మత్తులు చేపట్టే కార్యక్రమం నేటి నుండి ప్రారంభం అయిందని అన్నారు.అనంతరం మంత్రి అధికారులతో కలిసి లబ్ధిదారులకు దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. సదరు వార్డు నందు రోడ్డు పై గుంతలు పూడ్చే కార్యక్రమంలో మంత్రి మునిసిపల్ అధికారులతో జెసి తదితరులతో కలిసి పాల్గొని పట్టణంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, ఆర్డీఓ తిరుపతి రాంమోహన్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ తూడా చైర్మన్ నరసింహ యాదవ్, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రహదారులు బాగుంటే ప్రజా జీవనం సవ్యంగా సాగుతుంది

గుంతలు లేని రోడ్లు ప్రభుత్వ లక్ష్యం

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, మనం న్యూస్: ఏ ప్రాంతంలోనైనా రహదారులు బాగుంటే ప్రజా జీవనం సవ్యంగా సాగుతుందని అందుకు అనుగుణంగా గుంతలు లేని రోడ్లు వేయటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "గుంతల రహిత ఏపీ" కార్యక్రమంలో భాగంగా శనివారం కావలి మున్సిపాలిటీ పరిధిలోని బుడంగుంటలో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవత అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి చిరునామా కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధికి చిరునామాగా ముందుకెళ్తోందన్నారు. ఐదేళ్లు అరాచకాలతో రాష్ట్రంలో విధ్వంసక పాలన నడిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారని తెలిపారు. గత ఐదేళ్లు రోడ్లను నిర్వీర్యం చేశారని, తట్టెడు మట్టి వేసి గుంటలు పూడ్చకపోవడం వలన అనేకమంది ప్రాణాలను బలిగొన్నారని తెలిపారు. అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో ప్రజలు సంకీర్ణ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.826 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ సంబంధించి గ్రామాలను అనుసంధానం చేసే అంతర్గత రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తామని, వర్షాకాలం పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో రోడ్ల విస్తరణ జరుగుతుందని అన్నారు. నిన్నటి రోజున దీపావళి కానుకగా దీపం -2 పథకం క్రింద మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందని, నేడు గుంతలు రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం చేపట్టి గుంటలను పూడ్చటం జరుగుతుందని తెలిపారు. సోమశిల నుండి కావలి కాదు కొన్నిటిని విడుదల చేయడం జరిగిందని, అన్ని చెరువులు జల కలను సంతరించుకున్నాయని అన్నారు. నిర్భయంగా ప్రతి ఒక్కరూ పంటలు వేసుకోవచ్చని, ఆయకట్టులోని చిట్ట చివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. కావలి నియోజకవర్గం లో భారీ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, యువతకు భారీగా ఉద్యోగాలు లభించ నున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజల ఋణం తీర్చుకుంటానని, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, పులిమి విజయ్ భాస్కర్ రెడ్డి, పులిమి రామిరెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల కు అక్టోబర్ 10వ తేదీ నోటిఫికేషన్

నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో సాగు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా నీటిపారుదల శాఖ సూపరి%శీ%డెంట్ ఇంజనీర్ దేశా నాయక్, సోమశిల ప్రాజెక్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ లు మాట్లాడుతూ జిల్లాలో 490 నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు ,8 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులకు లకు, 7 ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు నవంబర్ 20వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందనీ. సాగునీటి సంఘాల అధ్యక్షులు ఎన్నిక నవంబర్ 21 నుండి 23 వరకు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. జిల్లాలో 490 సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించ డానికి 980 మంది పోలింగ్ అధికారులను, 7వేల396 మంది పోలింగ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు 37 మంది మాస్టర్ ట్రైనర్లుకు శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ పూజ , నెల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారి అనూష, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ, నీటిపారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ,డిప్యూటీవ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతలమయం

ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు శని వారం పాల్గొన్నారు.

గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు లేక ఎక్కడికక్కడ రోడ్లన్నీ గుంతలమయమయ్యాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

సంక్రాంతి నాటికి రోడ్లమీద గుంతలు లేకుండా పూర్తి చేయించే బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు నెల్లూరు రూరల్ లో నేను బాధ్యత తీసుకుంటా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని రోడ్లపై వెళ్లాలంటే ప్రజలు నరకం చూసేవారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య, టీడీపీ నాయకులు చెక్క సాయి సునీల్, తోట దామోదర్, దొరబాబు, శాంతి నాయుడు, ముని శేఖర్ నాయుడు, ఆకుల రాజేష్, వెంకటేశ్వర్లు నాయుడు, బాలకృష్ణ, పుష్పరాజు, కే.ఆర్. నాయర్, కుమార్, రఘు రామ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఐ గిరి బాబును సన్మానించిన పూర్వ విద్యార్థులు

కావలి, మనం న్యూస్: కావలి పట్టణంలోని బి ఎం ఏ బి ఎం డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు కావలి రెండవ పట్టణ సిఐ గిరిబాబు ను శనివారం కలిసి సన్మానించారు. ఉదయగిరి సీఐగా విధులు నిర్వహించి బదిలీపై కావలి రెండవ పట్టణ సిఐ గా వచ్చిన విషయం తెలుసుకొని వచ్చి కలిశారు. ఈ సందర్భంగా గిరిబాబు విద్యార్థి దశలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకునే విధంగా తోటి పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలతో పలు అంశాలను పంచుకుంటూ ఉన్నత స్థాయిలో నిలిచిన మీ లాంటి వారు ఆనాటి పూర్వ విద్యార్థులలో నుంచి ప్రత్యేకించబడి ప్రజలకు సేవ చేయటం, లా అండ్ ఆర్డర్ ను శక్తి వంచన లేకుండా అమలు పరుస్తూ అటు ప్రభుత్వం, ఇటు పాలకుల మన్ననలు పొందుతూ రావడం సంతోషంగా ఉందని అభినందించారు. ఈ సందర్భంగా సిఐ గిరిబాబు సైతం కొంత సమయం పూర్వ దశకు వెళ్లి కొద్ది నిమిషాలు వారందరితో కూలంకుషంగా మాట్లాడి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్నటువంటి బి ఎం ఏ బీ యం డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులైనటువంటి బాబు, ఖాదర్ బాషా, మస్తానయ్య, రమణయ్య, సుభాన్, జంగం తిరుపతయ్య, అలాగే సిఐ గిరిబాబు మీద ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ ముసునూరు నుంచి బ్రహ్మయ్య, హరీష్ వంశి తదితరులు కూడా వచ్చి కలసి అభినందనలు తెలుపుతూ పూలమాలలతో, శాలువా కప్పి స్వీట్ల తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు.

ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంతలు లేకుండా చేయడమే

"గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్" ప్రధాన ఉద్దేశం

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ల మరమ్మతులు చేయకపోవడంతో రోడ్లపై వెళ్లాలంటేనే ప్రయాణికులు హడలిపోయారని, అంతలా రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ధ్వంసం చేసిన రోడ్లను బాగు చేసి ప్రజలందరూ సాఫీగా ప్రయాణించేందుకు తమ ప్రభుత్వం పాట్ హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని రోడ్డు దుస్థితిని మెరుగుపరుస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్లపై పడిన గుంటలు పూడ్చేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో రూ. 3.47 కోట్ల తో 15 ఆర్ అండ్ బి రోడ్డు పనులను మొదలుపెట్టినట్లు మంత్రి వివరించారు. మరో 30 కోట్లతో ఆర్ అండ్ బి అధికారులు పనులను ప్రతిపాదించినట్లు చెప్పారు. వచ్చే మార్చి 31 లోగా ఆత్మకూరు నియోజకవర్గం లో 70 కోట్లతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని మంత్రి వివరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మొదటి ప్రాధాన్యతగా రోడ్లపై ఉన్న గుంటలను సంక్రాంతిలోగా పూడ్చేందుకు చర్యలు చేపట్టామని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి నూతన రహదారుల నిర్మాణాన్ని మొదలు పెడతామని మంత్రి స్పష్టం చేశారు. తన హయాంలో గొల్లపల్లి దగ్గర ఆగిన రోడ్డు నిర్మాణాన్ని తిరిగి తానే మొదలు పెడతానని, సంగం బ్యారేజ్ వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పారు. అలాగే వీర్ల గుడిపాడు బొగ్గేరు వాగు పై వంతెన నిర్మించి జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా, సంగం గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారికి సైడ్ కాలువలు, రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరోసారి అభివృద్ధి చేసేందుకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో ఆత్మకూరును ముందంజలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి వివరించారు. గ్రామాల్లోని సర్పంచులు కూడా తమ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు.

తొలుత మాముడూరు గిరిజన కాలనీలో సిమెంట్ రోడ్డు కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన రోడ్ షోలో పాల్గొన్నారు. స్థానిక గ్రామస్తులందరూ మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. గిరిజన కాలనీలో మహిళలు తమకు రామాలయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించిన మంత్రి రామాలయాన్ని మంజూరు చేసి, నిర్మాణ పనులను సంక్రాంతి నుంచి మొదలుపెట్టేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే మరో సిమెంట్ రోడ్డును కూడా గ్రామానికి మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, ఆత్మకూరు ఆర్డీవో పావని, స్థానిక ప్రజా ప్రతినిధులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధి దారులకు చెక్కులు పంపిణీ

కావలి, మనం న్యూస్: అనారోగ్య కారణంగా పలు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 22 మంది లబ్ధిదారులకు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి 22 మంది లబ్ధిదారులకు సంబందించిన రూ.22,04,735 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. పేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల్లో వివిధ శస్త్ర చికిత్సలు పొందినవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవచ్చని, మా నాయకులు మీకు అండగా ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ పెద్దగా అందరి బాగోగులు చూసుకుంటున్నారని, ఎవ్వరూ అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఏగురి చంద్రశేఖర్, తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, మనం న్యూస్: కావలి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో టిడిపి నాయకుడు మార్పుడి బాల అంకయ్య మనవడు గౌతం పుట్టినరోజు వేడుకలు బుడగుంట అంగన్ వాడి ప్రీ ప్రైమరీ స్కూల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పిల్లల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. చిన్నారులకు బట్టలు, ఫ్రూట్స్, చాక్లెట్స్, అందజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కొంతసేపు సరదాగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గడిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడుజిల్లా సమీక్ష మండలి సమావేశం

నెల్లూరు, మనం న్యూస్: జిల్లా సమీక్ష మండలి సమావేశం (డి ఆర్ సి) జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ .ఎం. డి. ఫరూక్ అధ్యక్షతన ఆదివారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు .ఆదివారం మధ్యాహ్నం 2. 30 గంటలకు పొదలకూరు రోడ్లోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే జిల్లా సమీక్ష మండలి సమావేశమునకు జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ ,శాసనసభ్యులు మండలి సభ్యులు పాల్గొంటారని, జిల్లా అధికారులందరూ తగిన సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

అబ్దుల్ మస్తాన్ ను పరామర్శించిన

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు మనం న్యూస్: ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స తీసుకొని ఇంటికి చేరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్ ని శనివారం నెల్లూరు జెండావీధి లోని వారి నివాసంలో .. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ మస్తాన్ త్వరగా కోలుకోవాలని, తనకు పూర్తి అండగా ఉంటానని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి వెంట..వై సి పి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ గారు, స్థానిక కార్పొరేటర్ కరిముల్లా గారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.